ప్రజాశక్తి
బుధవారం 12 జులై 2023 5 విజయనగరం



ప్రకృతి వ్యవసాయానికి ఆర్థిక సాయం : జెసి

ప్రజాశక్తి-విజయనగరం

ఎస్‌సి కార్పొరేషన్, ప్రకృతి వ్యవసాయ శాఖల సమన్వయంతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న షెడ్యూల్ కులాల రైతులకు రూ.10వేల విలువ గల విత్తనాలు, వ్యవసాయానికి పనికొచ్చే ఉపకరణాలను ఉచితంగా అందజేస్తామని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. పిఎంజెఎవై ప్రణాళిక కింద 2021-22 సంవత్సరానికి గాను పంపిణీ చేసేందుకు జిల్లా సమన్వయ కమిటీ మీటింగ్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది. ఎక్కువ మంది ఎస్‌సి రైతులతో ప్రకృతి వ్యవసాయం చేయించాలని వ్యవసాయాధికారులకు జెసి ఆదేశించారు. వ్యవసాయశాఖజెడి, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ఆ ందోళన చేస్తున్న అంగన్‌వాడీలు



ధర్నాకు సంఘీభావం తెలుపుతూ మాట్లాడుతున్న తమ్మినేని, సిఐటియు నాయకులు సురేష్, వ్యకాస నాయకులు శ్రీనివాస్

ఇక సమరమే

- రెండో రోజూ కదం తొక్కిన అంగన్‌వాడీలు
- కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ఆందోళన
- సమస్యలు పరిష్కరించకుంటే సిఎం ఇల్లు ముట్టడి
- న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం
- సిపిఎం సహా పలు ప్రజాసంఘాలు మద్దతు
- ముగిసిన 36గంటల మహాధర్నా



ఐసిడిఎస్ పీడీకి వినతినిస్తున్న నాయకులు



విప్లవ గీతాలు ఆలపిస్తున్న జానకిరామ్, డప్పుశ్రీను

సమస్యల పరిష్కారానికి దేశ వ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలో భాగంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద చేపట్టిన 36 గంటల మహాధర్నాకు రెండోరోజూ అంగన్‌వాడీ కార్యకర్తలు కదం తొక్కారు. జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా ధర్నాకు తరలివచ్చారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై కన్నెర్ర చేశారు. ప్రభుత్వాలు మొద్దునిద్ర వీడకపోతే తాడోపేడో తేలుస్తామని హెచ్చరించారు. వీరి ఆందోళనకు సిపిఎం సహాపలు ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన ఆందోళన రెండోరోజు మరింత ఉధృతంగా సాగింది. వేలాది మంది సెలవులు పెట్టుకొని కలెక్టరేట్ ఎదుటే వంటా వార్పు చేసుకొని నిరసన తెలిపితే జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో ఒక్క సారిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. జాతీయ రహదారిని దిగ్బంధించారు. డిఎస్‌పి గోవింద రావు కలుగచేసుకొని జిల్లా అధికారులను రప్పించే ప్రయత్నం చేశారు. ఐసిడిఎస్ పీడీ శాంతకుమారి వచ్చి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి నుంచి వినతిపత్రం స్వీకరించి తన పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కారానికి త్వరలో జాయింట్ మీటింగ్ పెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. మిగతా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

అంతకు ముందు కలెక్టరేట్ ఎదురుగా గణేష్ కోవెల రోడ్డుపై వేలాది మంది అంగన్‌వాడీలో ధర్నాను కొనసాగించారు. ఈ సందర్భంగా ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు వి.లక్ష్మి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి పైడిరాజు, ఎస్.అనసూయ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు టివి రమణ మాట్లాడారు. తాము గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతున్నా మని అన్నారు. ఎంతో మంది పేదలకు ఉపయోగకరంగా ఉన్న ఐసిడిఎస్‌ను బలోపేతం చేసేందుకు బడ్జెట్‌లో నిధులు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని కోరారు. కర్ణాటక, గుజరాత్, పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రం లో వేతనాలు పెంచినట్లు మన రాష్ట్రంలో ఎందుకు పెంచారని ప్రశ్నించారు. సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టకపోతే గతంలో చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి, రోశయ్యలకు పట్టిన గతే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఇప్పటి వరకు జిల్లాలకే పరిమితైన పోరాటం ఇక సిఎం ఇంటికి చేరుతుందని అన్నారు.

పోరాటానికి సిపిఎం సహా పలు సంఘాలు మద్దతు

అంగన్‌వాడీల ఆందోళనకు సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కె.దేవి, పి.లక్ష్మి, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు జి.అప్పలసూరి, పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శంకరరావు, ఆల్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు నాగభూషణం, యుటిఎఫ్ నాయకులు డి.రాము, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేశ్చంద్ర పట్నాయక్, జెఎవిఅర్ కె.ఈశ్వరరావు, ఫ్రెరో ఎల్లాయిస్ యూనియన్ నాయకులు గౌరినాయుడు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి పి రమణమ్మ, జనసేన మహిళా నాయకులు పి.కృష్ణవేణి డివై ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు హరీష్ మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న పోరాటం బతుకు పోరాటమని, సమాజ హితం కోరే పోరాటమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ లక్ష్యాలను నిర్వీర్యం చేస్తూ, ప్రైవేటీకరణ చేసే దిశగా ప్రయత్నిస్తున్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడంలో అంగన్‌వాడీలు ముందు వరుసలో ఉంటారన్నారు. అరకొర వేతనాలు ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగులని చెప్పి ఎటువంటి సంక్షేమ పథకాలు వర్తింపజేయడం లేదన్నారు. జీవో 7 ప్రకారం అన్ని సంక్షేమ పథకాలకూ అర్హులైన వీరికి ఎటువంటి పథకాలు ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. అంగన్‌వాడీలు ఒంటరి వారు కాదని, వారికి అన్ని వర్గాలు ప్రజలు అండగా ఉన్నారని, ప్రభుత్వం దిగి వచ్చి వారి సమస్యలు పరిష్కరించకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్సు యూనియన్ నాయకులు కృష్ణవేణి, ప్రభావతి, తులసి, విశాలాక్షి, వరలక్ష్మి, మంగ లక్ష్మి, రూపవతి, అరుణకుమారి, చెంచు లక్ష్మి జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన వేలాదిమంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. ధర్నాలో రేలా రేలా గాయకులు డప్పు శ్రీను, జానకిరామ్, ఎస్ఎఫ్ఐ, ఐద్వా నాయకులు పాడిన విప్లవ గీతాలు అలరించాయి.



ధర్నాలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు శంకర్రావు, హరీష్, సుధారాణి

కోలగట్ల జలాసనం

తిలకించిన మంత్రులు బొత్స, రాజన్నదొర, స్పీకర్ తమ్మినేని



ఆసనాన్ని తిలకిస్తున్న మంత్రులు, స్పీకర్, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జాతీయ స్విమ్మింగ్ పూల్ డేను పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సులోని స్విమ్మింగ్ పూల్‌లో డిప్యూటీ స్పీకర్ నిర్వహించిన జలాసన ప్రక్రియ అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ సిఎం పీడిక రాజన్న దొర, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వందలాది మంది ప్రజలు తిలకించారు. ఈ సందర్భంగా మంత్రులు క్రీడల ఆవశ్యకతను తెలుపుతూ డిప్యూటీ స్పీకర్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భావితర క్రీడాకారుల్లో తప్పకుండా స్ఫూర్తి నింపుతుందని అన్నారు. సామాజిక చైతన్యానికి, ప్రజల ఆరోగ్యానికి ఇలాంటి ప్రక్రియలు ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ.. డిప్యూటీ స్పీకర్ చేపట్టిన సాహసాన్ని అభినందించారు. ప్రజలు, అభిమానుల సౌకర్యార్థం ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సు ఆవరణలో, నగరంలో పలు చోట్ల ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

క్రీడల ప్రాధాన్యతను తెలియజేయాలన్నదే నా ఉద్దేశం

జలాసనం వేసిన అనంతరం మీడియాతో కోలగట్ల వీరభద్ర స్వామి క్రీడల ప్రాధాన్యతను నేటి యువతరానికి తెలియజేయాలన్నదే తన ముఖ్య ఉద్దేశమని, అందుకే ఈ వయసులో కూడా ఇలాంటి సాహసాన్ని చేశానని పేర్కొన్నారు. సెల్ ఫోన్లు, టీవీల మోజులో పడి యువత క్రీడలకు దూరం అవుతున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రయోజనకర నిర్ణయాలు తీసుకుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన వంతుగా నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని వివరించారు. మహిళల కోసం ప్రత్యేకంగా పార్కును నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. వయసుతో సంబంధం లేని క్రీడ.. స్విమ్మింగ్ అని దీన్ని రోజూ సాధనం చేయటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ధర్మాన కష్ణదాసు, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ సురేష్ బాబు, ఎమ్మెల్యేలు మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఎస్‌పి ఎం.దీపికా, కార్పొరేటర్లుయ పాల్గొన్నారు. అధికారులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధారాణి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఆశా వర్కర్స్‌తో సంబంధంలేని పనులు చేయించరాదని, ఆన్‌లైన్ వర్కుల పేరుతో జరుగుతున్న వేదింపులు, బెదిరింపులు వెంటనే ఆపాలని, ప్రభుత్వ సెలవులు మంజూరు చేయాలని ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుధారాణి డిమాండ్ చేశారు. మంగళవారం కెఎల్‌పురంలోని ఎన్‌పిఆర్ భవనంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.

14రకాల యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని, వాటి నుంచే పని చెయ్యాలని, 26 రకాల రికార్డులు రాయాలని ప్రభుత్వం హుకుం జారీచేసిందన్నారు. సెల్ఫోన్స్ పనిచేయకపోతే చేతి డబ్బుపెట్టి ఫోన్ కొనుగోలుచేసి పనిచేయాలని వేదిస్తున్నారన్నారు. రికార్డులు కూడా సొంత డబ్బులతో కొనుగోలు చేయాలని, లేకుంటే వేతనాలు కట్ చేస్తామని, ఉద్యోగం నుండి తొలగిస్తామని, అధికారులు బెదిరింపులు, వేదింపులు పెరిగాయన్నారు. పనిచేయని సెల్‌ఫోన్లతో ఆశా వర్కర్లు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని, ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు సక్రమంగా పనిచేయటంలేదని అన్నారు. ఆశావర్కర్స్ రోజూ విలేజ్ క్లినిక్, సచివాలయాలలో ఉదయం 9 నుండి సాయంత్రం 5గంటల వరకు ఉండాలని, క్లినిక్ లు క్లీన్ చేయటం, ఒపి వర్క్, అటెండర్ పనులు చేయించడం తో పాటు ఉదయం సాయంత్రం రెండు సార్లు రిజిస్టర్ లో సంతకాలు చేయాలని అధికారులు వేదిస్తున్నారన్నారు. ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు చేయించటం ఆపాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో యూనియన్ నాయకులు దేవి, కనకమహాలక్ష్మి, రాజేశ్వరి, త్రివేణి ,విజయ తదితరులు పాల్గొన్నారు.

రాజాంలో బస్ డిపో ఏర్పాటుకు ప్రతిపాదన

బస్ స్టేషన్ శంకుస్థాపనలో మంత్రి బొత్స



బస్‌స్టేషన్ నిర్మానానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు బొత్స, విశ్వరూప్

ప్రజాశక్తి-రాజాం

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేరుస్తూ, రాజాం బస్ స్టేషన్ నిర్మాణానికి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ మంగళవారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ.కోటీ, 48 లక్షల ఖర్చుతో, 1.42 ఎకరాల విస్తీర్ణంలో 10 ఫ్లాట్ ఫారాలతో ఈ నూతన బస్ స్టేషన్ ను నిర్మించనున్నారు. రోజుకు 126 బస్సులు, సుమారు 450 ట్రిప్పులు వేసే ఈ బస్ స్టాండ్ ద్వారా, ప్రతిరోజూ దాదాపు 25 వేలమంది రాకపోకలు సాగించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ, బస్ స్టేషన్ నిర్మాణం ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ గా పేర్కొన్నారు. రాజాంలో బస్ డిపో ఏర్పాటుకు కూడా ప్రతిపాదన చేస్తున్నట్లు చెప్పారు. దీనికి రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ కూడా సుముఖంగా ఉన్నారని వెల్లడించారు. బస్ స్టేషన్, డిపో ఒకే చోట ఉంటే సౌకర్యంగా ఉంటుందని సూచించారు. దీనికోసం సుమారు 3 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు దీనిపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎంపి బెల్లాన చంద్ర శేఖర్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎపిఎస్ ఆర్టీసి ఎమ్‌డి ద్వారకా తిరుమల రావు, ఛైర్మన్ మల్లిఖార్జున రెడ్డి, జోనల్ ఛైర్మన్ బంగారమ్మ, విజయనగరం జోనల్ ఇడి రవికుమార్, మూడు జిల్లాల ప్రజా రవాణా అధికారులు ఏ.విజయ్ కుమార్, కె.వెంకటరావు, సిహెచ్ అప్పల నారాయణ, డిపో మేనేజర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బిల్లులు ఇప్పిస్తాం...పనులు చేయండి

'బిల్లులు ఇప్పించే బాధ్యత పూర్తిగా మాదే. వెంటనే పనులు ప్రారంభించి పూర్తిచేయండి. బిల్లులు ఆలస్యం అయితే మమ్మల్ని అడగండి..' అని కాంట్రాక్టర్లకు మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చారు. రాజాం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై నాలుగు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం రాజాంలో మంగళవారం నిర్వహించారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణంపై ముందుగా సమీక్షించారు. సిమ్మెంటు, ఇసుక సరఫరాపై, పెండింగ్ బిల్లులపై మంత్రి ఆరా తీశారు. సిమ్మెంటు సరఫరా, న్యాయ వివాదాలపై సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల భవనాల నిర్మాణాలకు బిల్లులు ఎక్కడా పెండింగ్ లేవని చెప్పారు. . పూర్తయిన భవనాలన్నిటినీ ఈ నెలాఖరులోగా యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ఆదేశించారు. ప్రగతిలో ఉన్న భవనాల పనులను సెప్టెంబరులోగా పూర్తి చేయాలన్నారు. రాజాం రోడ్ల విస్తరణ పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి, మున్సిపల్, విద్యుత్ అధికారులు క్షేత్రస్థాయిలో రహదారుల తనిఖీ నిర్వహించి, రెండు రోజుల్లోగా సమగ్ర నివేదికను తమకు అందజేయాలని ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యేకంబాల జోగులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్‌పిబెల్లాన చంద్రశేఖర్, కలెక్టర్ నాగలక్ష్మి, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్, శ్రీకాకుళం జెడ్‌పి వైస్ ఛైర్మన్ జగన్ మోహనరావు, ఆర్‌డిఒ ఎం.అప్పారావు, నాలుగు మండలాల ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

త్వరితగతిన భూ సేకరణ : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం

జిల్లాలో ప్రధాన ఇరిగేషన్ ప్రాజెక్టులైన తోటపల్లి, తారకరామ తీర్థ సాగర్, బాబు జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ ను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి భూసేకరణ అధికారులకు ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్ లో భూ సేకరణపై జెసి మయూర్ అశోక్ తో కలసి సమీక్షించారు. తోటపల్లి ప్రాజెక్ట్ కు సంబంధించి ప్యాకేజి 2 పనులు ప్రారంభం అయ్యాయని, తెర్లాంలో డి.పట్టా భూముల సమస్య ఉందని చీఫ్ ఇంజనీర్ సుగుణాకర్ రావు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మలతను వివరాలపై కలెక్టర్ ఆరా తీసారు. ఎంత మంది రైతుల నుండి ఎంతెంత భూమి తీసుకుంటున్నదీ , భూములు ఇస్తున్న రైతులకు ఇచ్చే పరిహారం ఎంత అనే అంశాలపై రైతులకు వివరాలను రాత పూర్వకంగా ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. తారక రామ తీర్థ సాగర్ కి సంబంధించి ఆర్ అండ్ ఆర్ పనులు 6 నెలల్లోగా పూర్తి చేయాలని తెలిపారు. తారక రామతీర్థ సాగర్ పనులు వేగంగా జరిగేలా చూడాల న్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి సంబంధించి 5167 ఎకరాలను సేకరించాల న్నారు. ఆర్‌డిఒలు సూర్య కళ, అప్పా రావు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు పద్మలత, వెంకటేశ్వర రావు, సుదర్శన దొర, సూర్యనారాయణ, ఆర్ అండ్‌బి ఇఇ వెంకటేశ్వర రావు, సంబంధిత ప్రాజెక్టుల ఇఇలు, డిఇలు పాల్గొన్నారు.

ఆప్దా ప్రబంధన్ పురస్కారం కోసం దరఖాస్తులు

ప్రజాశక్తి-విజయనగరం

నేతాజీ సుబాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వచ్చే ఏడాది జనవరి 23న ప్రకటించే ఆప్దా ప్రబంధన్ పురస్కారం కోసం ఆగస్టు 31వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ విపత్తు నిర్వహణ రంగంలో వార్షిక జాతీయ అవార్డుగా పిలువబడే ఈ పురస్కారానికి www.dmawards.ndma.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తులు దాఖలు చేయాలని తెలిపారు.

ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే కేన్సర్‌ను నివారించొచ్చు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి దీపిక, డాక్టర్ తిరుమల ప్రసాద్

ప్రజాశక్తి-విజయనగరం

కేన్సర్‌ను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే నివారించవచ్చునని పలువురు వైద్యులు పేర్కొన్నారు. పోలీసుశాఖలో పని చేస్తున్న మహిళా పోలీసు ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు తిరుమల -మెడికవర్ ఆసుపత్రి, మహాత్మా గాంధీ కేన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచితంగా వైద్య పరీక్షలను, కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్‌పి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోక పోవడం, ఆరోగ్య సమస్యలను గుర్తించకపోవడం వల్ల అర్ధంతరంగా మృతి చెందుతున్నారని అన్నారు. కోవిడ్ అనంతరం, ఈ సమస్య మరింత తీవ్ర రూపందాల్చిందన్నారు. పోలీసు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, తిరుమల - మెడికవర్, మహాత్మగాంధీ ఆస్పత్రి వారు ఉచిత వైద్య పరీక్షలు చేయడం అభినందనీయమన్నారు. తిరుమల - మెడికవర్ ఆసుపత్రి ఎమ్‌డి డాక్టర్ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ - మహిళా పోలీసు సిబ్బంది వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకొని, గైనికాల జిస్టుల సలహాలను పొందాలన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొని, చికిత్స ప్రారంభిస్తే ఆరోగ్యాన్ని తిరిగి మెరుగుపర్చు కోవచ్చునన్నారు. మహాత్మా గాంధీ గైనకాలజిస్టు డాక్టర్ వి. సుభద్ర మాట్లాడుతూ - కేన్సర్ పరీక్షలను సకాలంలో చేసుకొని, ప్రాథమిక స్థాయిలో వైద్యం అందించి నట్లయితే, కేన్సర్‌ను జయించవచ్చు నన్నారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి ఎల్.శేషాద్రి, తిరుమల-మెడికవర్ ఎమ్‌డి డాక్టర్ కృష్ణశాంతి, డాక్టర్ మహేష్, కార్డియాలజిస్టు డాక్టర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

యువగళానికి సంఘీభావ పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-విజయనగరం కోట

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు మద్దతుగా మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో నగరంలో పాదయాత్ర చేపట్టారు. కలెక్టరేట్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అక్కడి నుంచి పాదయాత్ర బాలాజీ మార్కెట్, వెంకటలక్ష్మి జంక్షన్ మీదుగా రైల్వే స్టేషన్ కోవెల వరకు సాగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ పాదయాత్రలో లోకేష్ ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తారని తలెఇపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపిరాజు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బంగారు బాబు, మండల అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలి నాయుడు, రొంగలి రామారావు, కంది మురళీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆహార కమిషన్ సభ్యుడు పర్యటన

చీపురుపల్లి : రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు జిల్లా తనిఖీల్లో భాగంగా చీపురుపల్లి సివిల్ సప్లై ఎంఎల్ఎస్ పాయింట్ ను సందర్శించారు. ఆహార ధాన్యాల లభ్యత నాణ్యతను పర్యవేక్షించి, స్టాక్ వివరాలతో కూడిన బోర్డు విధిగా ఉండాలని గోడౌన్ ఇంఛార్జికి సూచించారు. జి. అగ్రహారం వద్ద ఎండియు వెహికల్‌లో వివరాలకు తగ్గ లభ్యత లేని కారణంగా కేసు నమోదుకు ఆదేశించారు. ఎంఈఓని ఆదేశించారు.

బాలుర వసతి గృహాన్ని బొబ్బిలికి మార్చాలి

ప్రజాశక్తి- బొబ్బిలి

కోమటిపల్లిలో ఉన్న బిసి బాలుర కళాశాల వసతి గృహాన్ని బొబ్బిలికి మార్చాలని విద్యార్థి జెఎసి రాష్ట్ర అధ్యక్షులు బి.సాయికిరణ్ యాదవ్ డిమాండ్ చేశారు. బొబ్బిలికి వసతి గృహాన్ని మార్చాలని కోరుతూ మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. బొబ్బిలిలో జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఐటిఐలు ఉంటే ఒక కళాశాల ఉన్న కోమటిపల్లిలో బిసి బాలుర కళాశాల వసతి గృహాన్ని పెట్టడం అన్యాయమన్నారు. వసతి గృహాన్ని బొబ్బిలికి మార్చాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదులో జాగ్రత్త వహించాలి

ప్రజాశక్తి - బొబ్బిలిరూరల్

ఓటర్ల నమోదులో తప్పులు జరగకుండా జాగ్రత్త వహించాలని ఆర్‌డిఒ శేష శైలజ బిఎల్‌ఒలను ఆదేశించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆమె బిఎల్‌ఒ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకే డోర్ నెంబర్ పై ఎక్కువ మంది ఓటర్ల నమోదులో సూక్ష్మ పరిశీలన చేయాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసేందుకు కళాశాలల్లో అవగాహన సభలను నిర్వహించాలని సూచించారు. ఫారం 6,8 నమోదులో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి. రాజేశ్వరరావు, ఎన్నికల డిటి నాగేశ్వరరావు బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

జనాభా పెరుగుదలపై అవగాహన

ప్రజాశక్తి - బొబ్బిలి

ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న జనాభా పెరుగుదల తద్వారా ఉత్పన్నమయ్యే సవాళ్లను, సమస్యలను ప్రతివారు అవగాహన చేసుకొని ముందుకు వెళ్లాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసి రాజు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక తాండ్రపాపారాయ కూడలిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా పెరుగుదల వల్ల నిరుద్యోగం, పేదరిక సమస్యలు పెరుగుతాయన్నారు. వనరుల కొరత, విద్య, వైద్య సదుపాయాల కొరత ఏర్పడుతుందన్నారు. పట్టణీకరణ పెరగటంతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్ గెంబలి శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌ఒ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - గుర్ల



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న జెడ్‌పిటిసి శీర

విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కోట్లది రూపాయిలు ఖర్చు చేస్తుందని జెడ్‌పిటిసి సీర అప్పల నాయుడు అన్నారు. నాడు నేడులో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రూ. 10 లక్షలతో ఏర్పాటు చేసిన రెండు ఆర్‌ఒ ప్లాంట్‌లను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మెరుగైన విద్య తో పాటు విద్యార్థుల ఆరోగ్యపై కూడా ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కళాశాలలో నాడు నేడు కింద పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పలాస వైసిపి పరిశీలకులు కెవి సూర్యనారాయణ రాజు, డిఎల్‌డిఎ ఛైర్మన్ బెల్లాన బంగారునాయుడు, నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, స్థానిక నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.సురేష్ కుమారు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలపై సమీక్ష

ప్రజాశక్తి - వేపాడ

స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జగనన్న కాలనీల నిర్మాణాలపై ఎంపిడిఒ పట్నాయక్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాల పరిధిలో నివసిస్తూ ఇంటి స్థలం లేని నిరుపేదలను గుర్తించి వారి జాబితాను రెవెన్యూ కార్యాలయానికి పంపించాలన్నారు. సర్వే చేసి అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. డిప్యూటీ తహశీల్దార్ సన్యాసినాడు మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసినప్పుడు సర్పంచ్, పాలకవర్గ సభ్యులు ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించండి

ప్రజాశక్తి - గజపతినగరం

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన, రక్తహీనత, పౌష్టికాహారం, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, లింగ వివక్ష తదితర అనేక అంశాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలకు పేదరికం, నిరక్షరాస్యత, అవగాహన లోపం ప్రధాన కారణాలన్నారు. బాల్యంలో గర్భం దాల్చిన వారిలో 59 శాతం మంది మహిళలు కేవలం రక్తహీనతతో మరణిస్తున్నారన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 112 నంబరునకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిఎచ్. రమేష్, ఎంఎస్‌కె దేవి, ఎ. శ్రీదేవి, దుర్గారావు, దాలిరాజు, హరి విద్యార్థులు పాల్గొన్నారు.

ఎపి సీడ్స్ నాణ్యత ఎలా ఉంది?

ప్రజాశక్తి- గంట్యాడ

ఎపి సీడ్స్ అందించిన విత్తనాలు నాణ్యత ఏ విధంగా ఉందని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి. శేఖర్ బాబు రైతులను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం మండలంలోని కొర్లాం, వసాది రైతు భరోసా కేంద్రాల్లోని రైతులతో ఆయన మాట్లాడి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. రైతులకు కందులు, చోడి విత్తనాలను పంపిణీ చేశారు. చోడిపంట గురించి మార్కెట్ ధరలను వివరించారు. కలుపు నివారణ తెగుళ్ల మందులను రైతుకు ఇస్తున్నామన్నారు. పచ్చి రొట్టి విత్తనాలను వినియోగించి భూసారాన్ని పెంచుకోవాలన్నారు. ఇంతవరకు ఏపీ సీడ్స్ ద్వారా నువ్వు విత్తనాలను ఇవ్వడం లేదని ఇక నుండి నువ్వు విత్తనాలను కూడా ఇస్తామని స్పష్టం చేశారు. అనంతరం రైతులకు కందుల మినీ కిట్లను పంపిణీ చేశారు. జెడి వీటి రామారావు మాట్లాడుతూ అపార పంటలపై దృష్టి సారించి అధిక దిగుబడిన సాధించి లాభాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ పద్మ, ఎఒ పి శ్యామ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - గజపతినగరం

గజపతినగరం నుండి పోరలి మధ్య సాగే రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయని పనులు వేగవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాయుడు కోరారు. రోడ్డును ప్రారంభించి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికి పనులు అంతంత మాత్రమే జరిగాయన్నారు. దీంతో దాదాపు 15 గ్రామాల ప్రజలు ఆ రోడ్డు మార్గంలో ప్రయాణిస్తూ తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రోజు కొన్ని వందల మంది విద్యార్థులు ఆటోలో ప్రయాణిస్తున్నారని పనుల్లో కనీసం భద్రతా చర్యలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. రానున్న వర్షాకాలంలో పనులు వేగవంతం చేయలేని పరిస్థితి ఉంటుంది కనుక ఇప్పుడే రోడ్డు పనులు వేగవంతం చేయాలని కోరారు. లేకపోతే విద్యార్థులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఎంఇఒలకు ఘన సన్మానం

ప్రజాశక్తి- మెరక ముడిదాం

స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో నూతన ఎంఇఒలకు మంగళవారం పిఆర్‌టియు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఆల్తి రాంబాబు ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ఎంఇఒలు ఎం. చంద్రశేఖర్, ఎం. ప్రసాదరావులను దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఆల్తి రాంబాబు, మండల అధ్యక్షులు ఆర్. సింహాద్రి మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు అందరిని కలుపుకొని అందరి సహకారంతో విద్యాభివృద్ధికి తోడ్పాడలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్‌టియు నాయకులు అల్తి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆశా కార్యకర్త మృతి

ప్రజాశక్తి- మెంటాడ

మండలంలో జక్కువ గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త శిర్లు వీరమ్మ (50) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. ఆమె ఆశా కార్యకర్తగా అందించిన సేవలు మరువలేనివని గ్రామస్థులతో పాటు సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాములు కొనియాడారు. మృతురాలి కుటుంబ సభ్యునికి ఆశా కార్యకర్త ఉద్యోగం కల్పించాలని రాకోటి రాములు డిమాండ్ చేశారు. ఆమె మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

అవినీతి రహిత పాలనే ధ్యేయం : రాజన్నదొర

ప్రజాశక్తి - మెంటాడ

అవినీతి రహిత సమాజ స్థాపన ధ్యేయంగా సిఎం పరిపాలన కొనసాగిస్తున్నారని అందుకు ప్రతి ఒక్కరు ఆయనకు రుణపడి ఉండాలని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలోని కైలాం, చల్లపేట గ్రామాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలనే సంకల్పంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, నాయకులు లెంక రత్నాకర్ నాయుడు, మండల సచివాలయ సమన్వయ కన్వీనర్ కనిమెరక త్రినాథ్, ఆయా గ్రామాల సర్పంచులు గండి వెంకట సత్య శ్యామలదేవి, వెంపదపు తనూజ, ఎంపిడిఒ త్రివిక్రమరావు, తహశీల్దార్ రామకృష్ణ, వైస్ ఎంపిపి ఈశ్వరరావు, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు రేగిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: నగర పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం 657 ధ్రువ పత్రాల జారీ చేశారు. స్థానిక అగరు వీధి వార్డు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, పట్టణ వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది, అగ్రికల్చర్ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల డైరెక్టర్లు, సచివాలయ కన్వీనర్లు, నగర పంచాయతీ, మెప్మా సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

డెంకాడ: రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చేయటానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని చొల్లంగిపేటలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాని వారి కోసం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిస్వార్థంగా పనిచేస్తున్న వాలంటీర్లపై నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, ఎంపిపిలు బంటుపల్లి వెంకటవాసుదేవరావు, వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మినాయుడు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం: ప్రజలందరికీ అవసరమైన ధ్రువపత్రాల పంపిణీకే ప్రభుత్వం నెలరోజుల పాటు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు కోరారు. మండలంలోని జన్నివలస గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసి 11రకాల ధ్రువపత్రాలు ఉచితంగా మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, సర్పంచ్ సారంగి దొర, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, జెసిఎస్ కన్వీనర్ చింతల సింహాచల నాయుడు, ఎంపిడిఒ రమామణి, ఉప తహశీల్దార్ సుబ్బారావు, పిఎసిఎస్ అధ్యక్షులు సత్యనారాయణ, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: మండలంలోని పాల్తేరు గ్రామ సచివాలయ పరిధిలో శివారాం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా 11రకాల సేవలు ఉచితంగా లభిస్తాయన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు ఆయా ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి పెద్దింటి రామారావు, సర్పంచ్ ఉడముల అప్పలనాయుడు, ఎంపిటిసి వంగపండు దివ్య, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. జగనన్న సురక్ష పేద ప్రజలకు రక్ష అని ఎంపిపి భోగి గౌరి అన్నారు. మండలంలోని తెంటువలస సచివాలయం పరిధిలో ఉన్న పెదపల్లి, తెంటువలస, గ్రామాల్లో మంగళవారం జెసిఎస్ కన్వీనర్ మరిపి శంకర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.

శృంగవరపుకోట: జగనన్న పథకాలే ప్రజలకు సురక్ష అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని సంత గౌరమ్మపేట,



జగనన్న సురక్షలో డిప్యూటీ సిఎం రాజన్నదొర

మెంటాడ: ధృవపత్రాలను పంపిణీ చేస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

పోతనపల్లి గ్రామ సచివాలయాలలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, జెసిఎస్ మండల ఇంఛార్జి వాకాడ సతీష్, పోతనపల్లి వెంకటరావు, సంత గౌరమ్మ పేట సర్పంచ్ జి.కళావతి, కృష్ణాపురం సర్పంచ్ యామిని దేవి, ఎంపిటిసి కునిశెట్టి శ్రీదేవి, కొట్టం చంద్రరావు, వసి ఒబ్బిన బంగారునాయుడు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కొత్తవలస: జగనన్న సురక్ష ప్రజల పాలిట శ్రీరామరక్షని ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ అన్నారు. మండలంలోని మంగళవారం కంటకాపల్లి సచివాలయం వద్ద ఎంపిడిఒ వై.పద్మజ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అధికారులను మీ గ్రామంలో ఉన్న సమస్య మీ గ్రామంలోనే పరిష్కరించే వీలుగా గ్రామాలలోనే జగనన్న సురక్ష ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నెక్కల నాయుడు బాబు, పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, వైసిపి మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, కంటకాపల్లి, కొటాకాపల్లి, చిన్నరావుపల్లి సర్పంచులు మదిన లక్ష్మి, పీతల కృష్ణయ్య, భూసారం దేవుడు, తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు తెలిపారు. మంగళవారం పట్టణ పరిధిలో గల 3వ సచివాలయం అగురువీధి, 11వ సచివాలయం ఇందిరమ్మ కాలనీ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, 22వ వార్డ్ కౌన్సిలర్ తెంటు పార్వతి, 23వ వార్డు కౌన్సిలర్ కోర్డపు రామారావు, పట్టణ అధ్యక్షులు ఇంటి గోపాల్ రావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వర్రప్రసాద్, మేనేజర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: అర్హుల సంక్షేమమే జగనన్న సురక్ష ధ్యేయమని ఎంపిపి సండి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి ఇందుకూరి సుబ్బలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని పోతనపల్లి, గౌరమ్మపేట గ్రామాలలో సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాలను వారు సందర్శించారు. ఈ సందర్భంలో, వివిధ రకాల ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతనపల్లి, గవరమ్మపేట సర్పంచులు వెంకటరావు, గోగాడ కళావతి తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు సంఘీభావ యాత్ర

ప్రజాశక్తి - నెల్లిమర్ల

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర మంగళవారం నాటికి 2వేల కిలోమీటర్ల మైలురాయిని పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో స్థానిక మొయిద జంక్షన్ నుండి జరజాపుపేట వరకు టిడిపి నాయకులు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం జరజాపుపేటలో ఏర్పాటు చేసిన సభలో కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నేటి వరకు అభివృద్ధి కుంటుపడిందని దీని వల్ల రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లే స్థితికి ఈ ప్రభుత్వాలు విధి విధానాలు తీసుకొచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మహంతి చిన్నంనాయుడు, కంది చంద్రశేఖర్ రావు, సువ్వాడ రవిశేఖర్, పతివాడ అప్పలనారాయణ, పతివాడ తమ్మినాయుడు, విజయనగరం పార్లమెంటరీ మహిళా అధ్యక్షులు సువ్వాడ వనజాక్షి, టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పతివాడ అప్పలనాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, ఆకిరి ప్రసాద్ రావు, మహంతి శంకర్రావు, పల్లె భాస్కర్‌రావు, కర్రోతు సత్యనారాయణ, బైరెడ్డి



నెల్లిమర్ల: సంఘీభావ యాత్ర చేపడుతున్న టిడిపి నాయకులు

లీలావతి, అట్టాడ శ్రీధర్, లెంక అప్పలనాయుడు, మైలపల్లి సింహచలం, అవనాపు సత్యనారాయణ, కళావతి, రాజశేఖర్, గరికిపేట మాజీ సర్పంచ్ చింతపల్లి సత్యనారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బొబ్బిలి: టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు వైసిపి ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఆగకుండా దిగ్విజయంగా ముందుకు వెళ్తుందని మాజీ ఎమ్మెల్యే తెంటు రాజా అన్నారు. లోకేష్ పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం కోటలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెంటు రాజా మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు ఆర్.శరత్, వి.సత్యనారాయణ, సీనియర్ నాయకులు రౌతు రామమూర్తి, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోళ్ల , గొంపల మధ్య కుదిరిన సఖ్యత

లక్కవరపుకోట: నియోజకవర్గంలో నిన్నటి వరకు కొనసాగిన టిడిపి వర్గ పోరు నేటితో ముగిసింది. ఈ నియోజకవర్గం నుండి టిడిపి తరపున మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, ఎన్ఆర్ఐ గొంప కృష్ణలు ఎమ్మెల్యే టికెట్‌ను ఆశించారు. అధిష్టానం నుండి తనకంటూ తనకు టికెట్ లభిస్తుందని ప్రచారాలు చేసుకున్నారు. విడివిడిగా ప్రచారాలు చేసుకున్న వీరు అధిష్టానం ఆదేశాలతో కలిసి పార్టీ ప్రచారానికి శ్రీకారం చుట్టారు. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళలం పాదయాత్ర 2 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి శ్రేణులు మండలంలోని రంగారాయపురం గ్రామపంచాయతీ నుండి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి స్వగృహం వరకు మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. పార్టీ ఆదేశాల మేరకు చేపట్టిన పాదయాత్రలో టిడిపి ఎస్ కోట ఇన్చార్జ్ కోళ్ల లలితకుమారి వర్గీయాలతో పాటు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి



ఎల్‌కోట: సంఘీబావ యాత్రలో పాల్గొన్న కోళ్ల లలితకుమారి, గొంప కృష్ణ

గొంప కృష్ణ వర్గీయులు కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎస్‌కోట నియోజకవర్గాన్ని టిడిపి కైవసం చేసుకోవడమే కాకుండా రాష్ట్రంలో అధికారం చేపడతాదన్నారు. తొలిత మండల కూడలి లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, నాయకులు తిక్కన చిన్నదేముడు, లక్కవరపుకోట, కొత్తవలస, జామి, వేపాడ, శంగవరపుకోట మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం: లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని నియోజకవర్గ ఇంఛార్జి కె.ఎ నాయుడు అన్నారు. పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం మీదుగా గణేష్ కోవెల జంక్షన్ వరకు పార్టీ కార్యకర్తలతో, అభిమానులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండారు బాలాజీ, గంట్యాడ శ్రీదేవి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గిరిజనుల భూములపై రాబందుల కన్ను

- వేరే వారి పేరున ఆన్‌లైన్ చేసిన విఆర్‌ఒ
- లబోదిబోమంటున్న గిరిజనులు

ప్రజాశక్తి- బొబ్బిలి

గిరిజనుల భూములపై రాబందులు కన్ను పడింది. గిరిజనుల భూములను వారికి తెలియకుండా వేరేవారి పేరు మీద ఆన్‌లైన్ చేయడంతో గిరిజనులు లబోదిబోమంటున్నారు. ఈ భూముల ఆన్‌లైన్ వెనుక విఆర్‌ఒ హస్తం ఉన్నట్లు గిరిజనులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని ఆర్‌డిఒ పి.శేషశైలజకు గిరిజనులు స్పందనలో ఫిర్యాదు చేశారు.

ఆన్‌లైన్‌లో భూమి మాయం

గిరిజనుల భూములను శివడవలస గ్రామానికి చెందిన శంబంగి కళావతి పేరు మీదకు ఆన్‌లైన్ చేయడంతో గిరిజనులు లబోదిబోమంటున్నారు. బొబ్బిలి మండలం కాశిందోరవలస పంచాయతీ ఎరకందొరవలస గ్రామానికి చెందిన గిరిజనులకు డొంగురువలస రెవెన్యూలో భూములున్నాయి. సర్వే నెంబర్ 36-2లో 1.97ఎకరా లుండగా శంబంగి కళావతికి 80సెంట్లు, సింగారపు పెదగోపమ్మకు 39సెంట్లు, సింగారపు భద్రమ్మకు 39సెంట్లు, కడుపుకూటి కామేష్‌కు 39సెంట్లు భూమి ఉంది. సింగారపు పెదగోపమ్మ, సింగారపు భద్రమ్మ, కడుపుకూటి కామేష్ భూములను శంబంగి కళావతి పేరున ఆన్‌లైన్ చేయడంతో వారంతా లబోదిబోమంటున్నారు. సర్వే నెంబర్ 36-11లో 1.27 ఎకరాల భూమి ఉండగా శంబంగి కళావతికు 47 సెంట్లు, సింగారపు లచ్చందొర, రాజారావుకు 80 సెంట్లు భూమి ఉంది. సింగారపు లచ్చందొర, రాజారావు భూమిని శంబంగి కళావతి పేరు మీద ఆన్‌లైన్ చేశారు. సర్వే నెంబర్ 86-2లో ఉన్న 1.78 ఎకరాలు భూమిలో శంబంగి కళావతికు 75 సెంట్లు, సింగారపు రాజారావుకు 51 సెంట్లు, సింగారపు లచ్చందొరకు 52 సెంట్లు భూమి సాగులో ఉంది. గిరిజనులకు ఎటువంటి ఆధారం లేనప్పటికీ తరతరాల నుంచి వారి సాగులో ఉంది. ఆయా భూములను కూడా శంబంగి కళావతి పేరుమీద ఆన్‌లైన్ చేయడంతో గిరిజనులు బోరున విలపిస్తున్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

భూ మాయ వెనుక విఆర్‌ఒ హస్తం

గిరిజనుల భూములు మాయం వెనుక కాశిందోరవలస విఆర్‌ఒ హస్తం ఉన్నట్లు సమాచారం. శంబంగి కళావతి నుంచి విఆర్‌ఒ డబ్బులు తీసుకుని తమ భూములను ఆన్‌లైన్‌లో కళావతి పేరు మీదకు మార్చివేశారని ఆరోపిస్తున్నారు. తమ భూములను మాయం చేసిన విఆర్‌ఒపై చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

ముఠా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - కొత్తవలస

మండల కేంద్రంలో పనిచేస్తున్న ముఠా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అసిస్టెంట్ లేబర్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ మండల కేంద్రంలో ముఠా కార్మికుల అగ్రిమెంటు ఫిబ్రవరి 2వ తేదీకి పూర్తి కావొచ్చిందని, అగ్రిమెంట్ అయిపోయిన వెంటనే కిరాణా షాపు, ఇతర షాప్ యజమానులు కార్మికులతో కొత్త అగ్రిమెంట్ చేసుకోవడానికి చర్చికి రావాలని కార్మికులు నోటీస్ ఇవ్వడం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యాలకు నోటీసు ఇచ్చి 5 నెలలు పూర్తి అయినప్పటికీ యజమానులు కాలయాపన చేస్తున్నారన్నారు. కార్మికులు మార్కెట్లో అన్ని రకాల ధరలు, వైద్య ఖర్చులు, పిల్లలు స్కూల్ ఫీజులు, ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు అన్ని రకాలుగా ధరలు విపరీతంగా పెరిగినందున యాజమాన్యం వాటిని గమనంలో ఉంచుకొని పెరిగిన ధరలకు అనుగుణంగా 90శాతం ధర పెంచి కొత్త అగ్రిమెంట్ చేయాలని యజమానులకు కార్మికులు నోటీసు ఇచ్చారన్నారు. యాజమాన్యం 25శాతం పెంచుతామని కార్మికులకు నోటీసు పంపారని దీనికి తాము అంగీకరించమని సమ్మెలోకి వెళ్తున్నామని ప్రకటించారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులు, కార్మిక సంఘ ప్రతినిధులతో సామరస్య పూర్వకంగా చర్చలు జరిపి కొత్త అగ్రిమెంట్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల సమ్మెచేసి ఆందోళనకు దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ, సిఐటియు నాయకులు గాడి అప్పారావు, చల్లా జగన్, ముఠా కళాసి సంఘం అధ్యక్షులు జామి రాము, ముఠా కళాసీల సంఘం కార్యదర్శి జామి రమణ, జక్కాన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

నాలుగేళ్లలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. మంగళవారం కొండ వెలగాడలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పివివి సూర్య నారాయణ రాజు గ్రామ వీధుల్లో పర్యటించి సంక్షేమ పథకాలు అమలు తీరును లబ్ధి దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం చూసి మరోసారి వైసిపికి మద్దతు పలకాలని కోరారు. వాలంటీర్లు పై జనసేన నేత చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ వాలంటీర్లు పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జగనన్న సురక్ష పరిశీలకులు అందవరపు సూరిబాబు, ఎంపిపి అంబళ్ళ సుధారాణి, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సలహా మండలి సభ్యులు అంబళ్ళ శ్రీరాములు నాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్ల వెంకట రమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాస రావు, వైస్ ఎంపిపిలు సారికి వైకుంఠం, పతివాడ సత్యనారాయణ, తుమ్మల పేట పిఎసిఎస్ అధ్యక్షులు కోట్ల పైడినాయుడు, దంతలూరి గిరిబాబు, కర్రోతు వెంకట రమణ అధికారులు పాల్గొన్నారు.

బొబ్బిలిరూరల్: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే ఎస్‌విసిహెచ్ అప్పలనాయుడు అన్నారు. మంగళవారం పిరిడి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును లబ్ది దారులకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు సంబంగి వేణుగోపాల్ నాయుడు, జెడ్పిటిసి శాంత కుమారి, సర్పంచ్, యంపిడిఒ రవికుమార్, ఇఒపిఆర్‌డి భాస్కరర్రావు తదితరులు పాల్గొన్నారు.

14న జాబ్ మేళా: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గజపతినగరం

మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో శుక్రవారం 16 కంపెనీలతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రణస్థలం సభలో సీఎం జగన్ మోహన్ రెడ్డి చెప్పిన విధంగా 70 శాతం ఉద్యోగాలు స్థానికులకే కల్పిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే ఈ జాబ్ మేళాలో యువతీ, యువకులు పాల్గొని అర్హతను బట్టి ఆయా కంపెనీలో ఉద్యోగ అవకాశాలు సాధించాలన్నారు. అనంతరం మెగా జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరించారు. కాగా పవన్ కల్యాణ్ వాలంటీర్లపై చేసిన ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. వాలంటీర్ వ్యవస్థ వల్ల ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరును జీర్ణించుకోలేక ఇటువంటి ఆరోపణలు చేశారన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, జెడ్‌పిటిసి గార తౌడు, పార్టీ నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాధ రావు, కర్రీ రామునాయుడు పాల్గొన్నారు.